# యెషయా 49వ అధ్యాయము

ద్వీపములారా, నా మాట వినుడి, దూరముననున్న జనములారా, ఆలకించుడి, నేను గర్భమున పుట్టగానే
యెహోవా నన్ను పిలిచెను. తల్లి నన్ను బడిలో పెట్టుకొనినది మొదలుకొని ఆయన నా నామము జ్ఞాపకము
చేసికొనెను.
2 నా నోరు వాడిగల ఖడ్గముగా ఆయన చేసియున్నాడు. తన చేతి నీడలో నన్ను దాచియున్నాడు
నన్ను మెరుగుపెట్టిన అంబుగా చేసి తన అంబులపొదిలో మూసిపెట్టియున్నాడు.
3 ఇశ్రాయేలు, నీవు నా సేవకుడవు నీలో నన్ను మహిమపరచుకొనెదను అని ఆయన నాతో చెప్పెను.
4 అయినను – వ్యర్థముగా నేను కష్టపడితిని ఫలమేమియు లేకుండ నా బలమును వృథాగా వ్యయపరచి
యున్నాననుకొంటిని. నాకు న్యాయకర్త యెహోవాయే, నా బహుమానము నా దేవునియొద్దనే
యున్నది.
5 యెహోవా, దృష్టికి నేను ఘనుడనైతిని నా దేవుడు నాకు బలమాయెను. కాగా తనకు సేవకుడనైయుండి
తన యొద్దకు యాకోబునుతిరిగి రప్పించుటకు ఇశ్రాయేలు ఆయనయొద్దకు సమకూర్చబడుటకు
నన్ను గర్భమున పుట్టించిన యెహోవా ఈలాగు నెల విచ్చుచున్నాడు
6 –నీవు యాకోడు గోత్రపువారిని ఉద్ధరించునట్లును ఇశ్రాయేలులో తప్పింపబడినవారిని రప్పించునట్లును నా
సేవకుడవై యుండుట ఎంతో స్వల్పవిషయము; భూదిగౌతములవరకు నీవు నేను కలుగజేయు రక్షణకు
సాధనమగుటకై అన్యజనులకు వెలుగై యుండునట్లు నిన్ని నియమించి యున్నాను. ఇశ్రాయేలు
విమోచకుడును పరిశుద్ధ దేవుడునగు? యెహోవా మనుష్యుల చేత నిరాకరింపబడినవాడును జనులకు
అసహ్యుడును నిర్దయాత్ముల సేవకడునగు వానితో ఈలాగు సెలవిచ్చుచున్నాడు –యెహోవా
నమ్మకమైనవాడనియు, ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడు నిన్ను ఏర్పరచుకొనిననియు రాజులు గ్రహించి
లేచెదరు అధికారులు నీకు నమస్కారము చేసెదరు.
8 యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు –అనుకూలసమయమందు నేను నీ మొర నాలకించి నీకు
ఉత్తరమిచ్చితిని రక్షణదినమందు నిన్ను ఆదుకొంటిని. –బయలు వెళ్లుడి అని భంధింప
బడినవారితోను, –బయటికి రండి అని చీకటిలోనున్న వారితోను చెప్పుచు దేశమును చక్కపరచి పాడైన
స్వాస్థ్యములను పంచి పెట్టుటకై నిన్ను కాపాడి ప్రజలకు నిబంధనగా నియమించితిని.
9 మార్గములలో వారు మేయుదురు చెట్టులేని మిట్టలన్నిటిమీద వారికి మేపు కలుగును
10 వారియందు కరుణించువాడు వారిని తెడుకొనిపోడుచు నీటిబుగ్గలయొద్ద వారిని నడిపించును
కాబట్టి వారికి ఆకలియైనను దప్పియైనను కలుగదు. ఎండమావులైనను ఎండయైనను వారికి తగులదు.
11 నా పర్వతములన్నిటిని త్రోవగా చేసెదను నా రాజమార్గములు ఎత్తుగా చేయబడును.
12 చూడుడి వీరు దూరమునుండి వచ్చుచున్నారు. వీరు ఉత్తర దిక్కునుండియు పడమటి దిక్కునుండియు
వచ్చుచున్నారు. వీరు సీనీయుల దేశమునుండి వచ్చుచున్నారు.

13 శ్రమనొందిన తన జనులయందు జాలిపడి యెహోవా తన జనులకు ఓదార్చియున్నాడు
ఆకాశమా, ఉత్సాహధ్వని చేయుము భూమీ, సంతోషించుము
పర్వతములారా, ఆనందధ్వని చేయుడి.
14 అయితే సీయోను-యెహోవా నన్ను విడిచిపెట్టి యున్నాడు ప్రభువు నన్ను మరచియున్నాడని
అనుకొనుచున్నది.
15 స్త్రీ తన గర్భమున పుట్టిన బిడ్డను కరుణింపకుండ తన బంటిపిల్లను మరచునా?
వారైన మరచుదురు గాని నేను నిన్నుమరవను.
16 చూడుము నా యరచేతులమీదనే నిన్ను చెక్కియున్నాను. నీ ప్రాకారములు నిత్యము నాయెదుట
నున్నవి
17 నీ కుమారులు త్వరపడుచున్నారు. నిన్ను నాశనముచేసి నిన్ను పాడుచేసినవారు నీలో నుండి బయలు
వెళ్లుచున్నారు.
18 కన్నులెత్తి నలుదికల చూడుము వీరందరు కూడుకొనుచు నీ యొద్దకు వచ్చుచున్నారునీవు వీరినందరిని
అభరణముగా ధరించుకొందువు. పెండ్లికుమార్తె ఒడ్డాణము ధరించుకొనునట్లు నీవు వారిని
అలంకారముగా ధరించుకొందువు. నా జీవముతోడని ప్రమాణము చేయుచున్నానని యెహోవా నా
సెలవిచ్చుచున్నాడు.
19 నివాసులు విస్తరించినందున పాడైన నీ చోట్లును బీటి స్థలములును నాశనము చేయబడిన నీ భూమియు
వారికి ఇరుకుగా ఉండుము. నిన్ను మ్రింగివేసినవారు దూరముగా ఉందురు.
20 నీవు సంతానహీనురాలవైనప్పుడు నీకు పుట్టిన కుమారులు -ఈ స్థలము మాకు ఇరుకుగా ఉన్నది.
ఇంక విశాలమైన స్థలము మాకిమ్మని నీ చెవులలో చెప్పుదురు.
21 అప్పుడు నీవు-నేను నా పిల్లలను పోగొట్టుకొని, సంతానహీనురాలను, ఒంటరినై, ఇటు అటు
తిరుగులాడుచున్న పరదేశురాలనే గదా? వీరిని నాయందు కనినవాడెవడు? వీరిని పెంచినవాడెవడు?
నేను ఒంటరికత్తెనై విడవబడితిని, వీరు ఎక్కడ ఉండిరి? అది నీ మనస్సులో నీవనుకొందువు.
22 ప్రభువగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు . -నేను జనములతట్టు నా చెయియెత్తుచున్నాను
జనములతట్టు నా ధ్వజము ఎత్తుచున్నాను. వారు నీ కుమారులను రొమ్మునమంచుకొని వచ్చెదరు
23 రాజులు నిన్ను పోషించు తండ్రులుగానువారి రాణులు నీకు పాలిచ్చుదాదులుగాను ఉండెదరు
వారు భూమిమీద సాగింపడి నీకు నమస్కారము చేసెదరు. నీ పాదముల ధూళి నాకెదరు.
అప్పుడు నేను యెహోవాననియు నాకొరకు పెట్టుకొనువారు అవమానము నొందననియు నీవు
తెలిసికొందువు.
24 బలాఢ్యుని చేతిలోనుండి కొల్లసొమ్ము ఎవడు తీసికొనగలడు? భీకరులు చెరపట్టినవారు
విడిపింపబడుదురా?

25 యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. -బలాఢ్యులు చెరపట్టినవారు సహితము విడిపింపబడుదురు
భీకరులు చెరపట్టినవారు విడిపింపబడుదురు. నీతో యుద్ధము చేయువారితో నేనే యుద్ధము చేసెదను
నీ పిల్లలను నేనే రక్షించెదను.
26 యెహోవానైన నేనే నీ రక్షకుడవనియు, యాకోబు బలవంతుడు నీ విమోచకుడనియు మనుష్యులందరు
ఎరుగునట్లు నిన్ను బాధపరచువారికి తమ స్వమాంసము తినిపించెదను
క్రొత్తద్రాక్షారసము చేత మత్తులైనట్టుగా రక్తము చేత వారు మత్తులగుదురు.

# Isaiah 49

1Listen, O isles, unto me; and hearken, ye people, from far; The LORD hath called me from the womb; from the bowels of my mother hath he made mention of my name.

2And he hath made my mouth like a sharp sword; in the shadow of his hand hath he hid me, and made me a polished shaft; in his quiver hath he hid me;

3And said unto me, Thou art my servant, O Israel, in whom I will be glorified.

4Then I said, I have laboured in vain, I have spent my strength for nought, and in vain: yet surely my judgment is with the LORD, and my work with my God.

5And now, saith the LORD that formed me from the womb to be his servant, to bring Jacob again to him, Though Israel be not gathered, yet shall I be glorious in the eyes of the LORD, and my God shall be my strength.

6And he said, It is a light thing that thou shouldest be my servant to raise up the tribes of Jacob, and to restore the preserved of Israel: I will also give thee for a light to the Gentiles, that thou mayest be my salvation unto the end of the earth.

7Thus saith the LORD, the Redeemer of Israel, and his Holy One, to him whom man despiseth, to him whom the nation abhorreth, to a servant of rulers, Kings shall see and arise, princes also shall worship, because of the LORD that is faithful, and the Holy One of Israel, and he shall choose thee.

8Thus saith the LORD, In an acceptable time have I heard thee, and in a day of salvation have I helped thee: and I will preserve thee, and give thee for a covenant of the people, to establish the earth, to cause to inherit the desolate heritages;

9That thou mayest say to the prisoners, Go forth; to them that are in darkness, Shew yourselves. They shall feed in the ways, and their pastures shall be in all high places.

10They shall not hunger nor thirst; neither shall the heat nor sun smite them: for he that hath mercy on them shall lead them, even by the springs of water shall he guide them.

11And I will make all my mountains a way, and my highways shall be exalted.

12 Behold, these shall come from far: and, lo, these from the north and from the west; and these from the land of Sinim.

13 Sing, O heavens; and be joyful, O earth; and break forth into singing, O mountains: for the LORD hath comforted his people, and will have mercy upon his afflicted.

14 But Zion said, The LORD hath forsaken me, and my Lord hath forgotten me.

15 Can a woman forget her sucking child, that she should not have compassion on the son of her womb? yea, they may forget, yet will I not forget thee.

16 Behold, I have graven thee upon the palms of my hands; thy walls are continually before me.

17 Thy children shall make haste; thy destroyers and they that made thee waste shall go forth of thee.

18 Lift up thine eyes round about, and behold: all these gather themselves together, and come to thee. As I live, saith the LORD, thou shalt surely clothe thee with them all, as with an ornament, and bind them on thee, as a bride doeth.

19 For thy waste and thy desolate places, and the land of thy destruction, shall even now be too narrow by reason of the inhabitants, and they that swallowed thee up shall be far away.

20 The children which thou shalt have, after thou hast lost the other, shall say again in thine ears, The place is too strait for me: give place to me that I may dwell.

21 Then shalt thou say in thine heart, Who hath begotten me these, seeing I have lost my children, and am desolate, a captive, and removing to and fro? and who hath brought up these? Behold, I was left alone; these, where had they been?

22 Thus saith the Lord GOD, Behold, I will lift up mine hand to the Gentiles, and set up my standard to the people: and they shall bring thy sons in their arms, and thy daughters shall be carried upon their shoulders.

23 And kings shall be thy nursing fathers, and their queens thy nursing mothers: they shall bow down to thee with their face toward the earth, and lick up the dust of thy feet; and thou shalt know that I am the LORD: for they shall not be ashamed that wait for me.

24 Shall the prey be taken from the mighty, or the lawful captive delivered?

25 But thus saith the LORD, Even the captives of the mighty shall be taken away, and the prey of the terrible shall be delivered: for I will contend with him that contendeth with thee, and I will save thy children.

26 And I will feed them that oppress thee with their own flesh; and they shall be drunken with their own blood, as with sweet wine: and all flesh shall know that I the LORD am thy Saviour and thy Redeemer, the mighty One of Jacob.